అంబేద్కర్ సెంటర్ వద్ద కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, పక్కన మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ: జవహర్‌నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న హరిశ్రేడ్డి

ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- పచ్చని తెలంగాణలో నిప్పులు చల్లిన రేవంత్‌రెడ్డి
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి
- అభివృద్ధి అంటే తెల్వని వ్యక్తి ఎమ్మెల్యే అయ్యిండు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

కృష్ణకాలనీ, మే 10: ఝూటామాటల కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సమావేశానికి వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనేక వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలనలో తెలంగాణతో పాటు భూపాలపల్లి అభివృద్ధిలో పూర్తిగా కుంటుపడిందన్నారు. 30వేల ఉద్యోగాలకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పరీక్షలు జరిగాయని, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, దమ్ముంటే మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పాలన కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. పచ్చని తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చల్లాడిని, అబద్దాల పునాదులపై, అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెనెక్కాడన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతు ఉండాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్రేడ్డి, కౌన్సిలర్లు నూనె రాజు, జక్కం రవికుమార్, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, మాడ కమలా లక్ష్మారెడ్డి, ఆకుదారి మమతా రాయమల్లు, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, మేకల రజితా మల్లేశ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

రేగొండ: మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన అవినీతి కాంగ్రెస్‌పై ప్రజల పోఆ బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కోసం శుక్రవారం మండలంలోని రూపిరెడ్డిపల్లె, రేగొండ, రంగయ్యపల్లె, పోచంపల్లె, రాయపల్లెలో రేగొండ పట్టణ అధ్యక్షుడు కొలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, అనంతరం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిరంతరం పోరాడి అభివృద్ధి కోసం బాటలు వేసిన బీఆర్ఎస్ ఆభ్యర్థిని గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల ఆధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకులు కుందురు విద్యాసాగర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, మాదాటి కరుణాకర్‌రెడ్డి, రూపిరెడ్డి చంద్రారెడ్డి, పన్నాటి శ్రీనివాస్, సామాల పాపిరెడ్డి, చంద్రారెడ్డి, లింగారెడ్డి, దగ్గు విజేందర్‌రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైతం..

కృష్ణకాలనీ: అబద్దాల కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైతమని, పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్రేడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ పార్టీ వార్డు ఇన్‌చార్జుల ఆధ్వర్యంలో శుక్రవారం వార్డుల్లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, వార్డు ఇన్‌చార్జిలు సెగ్గం సిద్దు, బుర్ర కుమారస్వామి, నాగు దేవేందర్‌రెడ్డి, బీబీచారి, లట్ట రాజబాబు, దుగ్యాల కిషన్‌రావు, బుర్ర రమేశ్, మంగళపల్లి తిరుపతి, చుక్క బాలరాజు, పిల్లి వేణు, ఎండీ కరీం, బండారి రవి, గడ్డం కుమార్‌రెడ్డి, మేకల మల్లేశ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

టేకుమట్లలో..

టేకుమట్ల : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని పార్టీ నాయకులు మండలంలోని ఎంపేడు, ఆరేపల్లిలో శుక్రవాం ఉపాధి కూలీలను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, ఎంపేడు మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య, లాడే రవీందర్, పొనగంటి బాబు, గువ్వాడి శివ, లక్ష్మణ్, సాంబశివరావు, గడ్డి గోపాల్ నాయకులు పాల్గొన్నారు.

చెల్పూర్‌లో..

గణపురం: వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని శుక్రవారం మండలంలోని చెల్పూర్ జీపీ పరిధిలో మూడో వార్డు ఎస్సీ మాలకాలనీలో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. అదేవిధంగా పార్టీ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మండలంలోని గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేశారు. ఎంపీటీసీ చెన్నూరి రమాదేవీ మధుకర్, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాస రావు, మాజీ ఉప సర్పంచ్ రాజీయా, గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దొగ్గెల సుధాకర్, మండల యూత్ అధ్యక్షుడు మోతుకూరి పవన్, సొసైటీ డైరెక్టర్ రామదాసు రాజు, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే ఓటు వేయాలి : జడ్పీటీసీ

చిట్యాల : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాలపూర్‌లో ఉపాధి కూలీల వద్ద ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే తెలంగాణ ప్రగతి సాధన కొనసాగుతుందనారు. అనంతరం పార్టీ జిల్లా నాయకుడు చింతల రమేశ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం, ఏలేటి రామయ్య పల్లి, కైలాపూర్, చింతకుంట రామయ్యపల్లి, నవాబుపేట, తిరుమలాపూర్, జూకల్, చల్లగరిగా, మూచినిపర్తి, కొత్తపేట, భావుసింగ్‌పల్లి గ్రామాల్లో నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ క్రాంతికుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజుయాదవ్, ప్రవీణ్, ఎరుకొండ రఘు, పోషాల రాజు, కాట్రెవుల కుమార్, పీసర సురేశ్, అంబాల రాజు, వెంకటేశ్, మేర రాజు, శ్రీనివాస్, నాగరాజు, సాంబయ్య, దుగ్గేంద్రచారి పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల పేరుతో మోసం

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఏటూరునాగారం, మే 10: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు సరైన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనర్సింహారావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఓడవాడలోని హనుమాన్ గుచి వద్దకు నాయకులు, కార్యకర్తలు చేరుకొన్నారు. మహబూబాబాద్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, ఆరు గ్యారెంటీలని చెప్పి నాలుగు మాసాల్లోనే మోసం చేసిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ర్యాలీ అనంతరం కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పోరాటంతోనే రైతు బంధు ఖాతాల్లో పడిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ములుగు జిల్లా ప్రకటించడంతో పాటు మెడికల్ కాలేజీ ఇచ్చిందని, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, డయాలసిస్ సెంటర్, 250 పడకల వైద్యశాల ఇచ్చామన్నారు. ప్రజలంతా ఆలోచన చేసి కవితను గెలిపించాలని కోరారు. ర్యాలీలో పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, ములుగు జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి, వినయ్‌కుమార్, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనువాస్‌రెడ్డి, ఏటూరునాగారం మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, నాయకులు టీ మల్లారెడ్డి, గోవింద్‌నాయక్, కే ప్రదీప్‌రావు, ఖాజాపాషా, వలిబాబా, టీ కృష్ణ, కే చిట్టిబాబు, టీ రఘు, కే రామకృష్ణ, కే చంద్రబాబు, జీ భోజారావు, డీ కిరణ్, టీ పద్మ, కే ఉమామహేశ్వరి, ఎస్ లక్ష్మణ్‌రావు, మండలాల నాయకులు పాల్గొన్నారు.

కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి

వెంకటాపూర్ : మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేశారు. నల్లగుంటలో మండల మాజీ అధ్యక్షుడు పోరిక హర్జినాయక్, మాజీ ఎంపీటీసీ జనగాం రవీందర్ ప్రతీ ఇంటికి, ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మండల కేంద్రంతో పాటు, పాలంపేట, లక్ష్మీదేవిపేట, నర్సాపూర్, నారాయణపూర్, పాపయ్యపల్లి, కేశవపూర్ గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేర్ల రవి, దాసరి రమేశ్, రెడ్డి నర్సయ్య, పినెడ్డి భూంరెడ్డి, బానోత్ పాపనాయక్, అంబటి నర్సయ్య, బండ సాంబయ్య, రామగిరి తిరుపతి, గంప మధు, భూక్యా రాజుకుమార్, దూడపాక రాజు, కారుపోతుల సత్యం,

ఏటూరునాగారం : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, పక్కన మాజీ ఎమ్మెలే పెద్ది

వెంకటాపురం (నూగూరు): ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

మూల రత్నాకర్, దావు బాబు, ముస్కె స్వామి, కోల శ్రీనివాస్, పిట్టల శేఖర్, బొమ్మ రమేశ్, దండెపెల్లి రాజేశ్, రాజుకుమార్ పాల్గొన్నారు.

పస్రాలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

గోవిందరావుపేట: మండలంలోని పస్రాలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను కారు గుర్తుకు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎలిశాల వెంకన్న, ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, లావుడ్యా రాంచందర్, పున్నం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం (నూగూరు) : మండలంలోని వీఆర్‌కే పురం, చొక్కాల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ అభ్యర్థి కవితను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ డివిజన్ నాయకులు గూడవర్తి నర్సింహమూర్తి, అధికార ప్రతినిధి డర్రా దామోదర్, సీనియర్ నాయకులు వీ లక్ష్మీనారాయణ, ముడుంబా శ్రీను, శాంతమూర్తి, గడ్డం వివేక్, పూనెం శ్రీదేవి పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి : డీఎస్పీ

చిట్యాల, మే 10: ఈనెల 13న ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్‌యాదవ్ పరిధిలోని ఎస్సైలతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో వివరించారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఎవరూ పార్టీ ప్రచారాలు చేయకుండా చూడాలన్నారు. ప్రజలు ఓటింగ్ రోజు పోలీసులు, పోలింగ్ సిబ్బందికి సహకరించాలని, ఎవరైనా చట్ట ఉల్లంఘన కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఐపీఐ సభ్యుడిగా పద్మా నాగరాజు

గణపురం, మే 10: ఇండియన్ పోలీస్ ఇనిస్టిట్యూట్(ఐపీఐ) శాశ్వత సభ్యుడిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలానికి చెందిన న్యాయవాది పద్మా నాగరాజ్ ఎంపిక య్యారు. ఇండియాలో క్రిమినల్ చట్టాలపై పరిశోధన కొనసాగించడంతో పాటు పోలీస్ సంస్కరణల కోసం ఉద్యమించడం సంస్థ ముఖ్య ఉద్దేశం. నాగరాజు ఇప్పటికే ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిమినాలజీ ఐఎస్‌సీ సభ్యుడిగా ఉండి, లిటిల్ డిస్కర్స్ ఆన్ ఇండియన్ ఫెడరలిజం పుస్తక రచయితగా నాగరాజ్ చిన్న వయసులోనే పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. తనను ఈ సంస్థకు పరిశోధన సభ్యుడిగా ప్రతిపాదన చేసిన మాజీ డీజీపీ నాయర్, ఏపీ ఎస్పీ సరితకు కృతజ్ఞతలు తెలిపారు. నాగరాజు ప్రస్తుతం హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

మతోన్మాద శక్తులను ఓడించాలి : సీపీఎం

ఏటూరునాగారం, మే 10: మతోన్మాద బీజేపీని ఓడించి లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ ఎన్నికల ప్రణాళిక బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ పాలనలో సామాజిక న్యాయం, ఫెడరలిజం దెబ్బతిని ప్రజాస్వామ్య విలువలు మంట కలిసాయన్నారు. ప్రశ్నించే గొంతులను దేశద్రోహుల పేరుతో అరెస్ట్ చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు దావూద్, చిరంజీవి, తోలెం కిష్టయ్య, చిటమట రమేశ్, బాలోజు రమేశ్, బోట కృష్ణ, నాయిని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు

- కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు రాకేశ్

మహదేవపూర్ (కాటారం), మే 10: బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గంగారంలో ఉపాధి హామీ పనుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. అదేవిధంగా మహదేవపూర్ మండలంలోని బెగ్లూర్‌లో ఉపాధి పని ప్రదేశాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, మహిళా మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, చల్ల ఓదేలు, సుంకె మధు, గోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగారంలో కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న రాకేశ్

ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు : ఎస్పీ

ములుగురూరల్, మే 10: ఈ నెల 13న జరిగే ఎన్నికలకు జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయం నుంచి జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక జూమ్‌కాల్ ద్వారా మాట్లాడారు. ఎన్నికల నియమావళి అనుసరించి ఓటింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఓటర్లతో పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలని, పోలింగ్ బూత్‌లోని ప్రిసైడింగ్ ఆఫీసర్ సలహాల మేరకు నడుచుకోవాలన్నారు. సెల్‌ఫోన్‌లు ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి పోలింగ్ బూత్‌లోకి అనుమతించరాదని, శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే ప్రిసైడింగ్ అధికారి లేదా సెక్టార్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఉన్న తాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఉదయం జరిగే మాక్ పోలింగ్ నుంచి పోలింగ్ అనంతరం ఈవీఎంల తరలింపు వరకు పూర్తి బాధ్యత పోలీస్ వ్యవస్థపై ఉంటుందని తెలిపారు. జిల్లా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, సురక్షితమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

ములుగురూరల్, మే 10: ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి చిత్రామిశ్రా అన్నారు. శుక్రవారం ములుగులోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ ఆఫీసర్లు, ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ చేసే సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. సెక్టార్ అధికారులు పోలింగ్ రోజున ఏర్పాట్లు సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఉదయం ఆరు గంటలకే మాక్ పోలింగ్ నిర్వహించాలని, ఈవీఎంలు పనిచేయకపోతే వెంటనే మార్చాలన్నారు. పోలింగ్ సజావుగా సాగేలా అందరు సహకరించాలన్నారు. ఎండల నేపథ్యంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, అధికారులు ఉన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలి

మహదేవపూర్, మే 10: ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలని జిల్లా మేనేజర్ విక్రమ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఆరోగ్య శ్రీ సేవలను, రికార్డులను ఆయన పరిశీలించారు. డయాలసిస్ పేషెంట్‌లతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డయాలసిస్ సెంటర్ నిర్వాహకులు, సిబ్బంది ఉన్నారు.

ఏజెన్సీలో పోలీసుల హై అలర్ట్..!

వాజేడు, మే10: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఉదయం ప్రధాన రహదారుల పక్కన మావోయిస్టు కరపత్రాలు వెలిసిన నేపథ్యంలో వాజేడు ఏజెన్సీలోని పోలీసులు హై అలర్ట్ అయ్యారు. గ్రామల్లో కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రామ్‌తో పాటు వాహనలను తనిఖీ చేశారు. అపరిచత వ్యక్తులు గ్రామంలోకి వస్తే సమాచారం అందించాలని పేరూరు ఎస్సై గోర్ల రమేశ్ కృష్ణాపురం గ్రామస్తులకు సూచించారు. చెరుకురు గ్రామం వద్ద హైదరాబాద్– భూపాలపట్నం 163 జాతీయ రహదారిపై వాజేడు ఎస్సై చావాళ్ల వెంకటేశ్వరరావు సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి వాహనలను తనిఖీ చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాలకు వచ్చిపోయో వాహనాలను తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి, పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు.

19 నుంచి మల్లూరు బ్రహ్మోత్సవాలు

మంగపేట, మే 10: మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు దేవస్థాన ఇన్‌చార్జి ఈవో శనిగల మహేశ్, అర్చకులు అన్నారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో బ్రహ్మోత్సవాల పోస్టర్లను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అర్చకులు రాఘవాచార్యులు, రజశేఖరశర్మ, పవన్‌కుమార్ ఆచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, సీతారాములు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

గణపురం, మే 10: బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్‌చార్జి డీసీపీవో వెంకటస్వామి అన్నారు. శుక్రవారం జిల్లా సంక్షేమాధికారి ఈ నాగేశ్వర రావు ఆదేశాల మేరకు మండలంలోని చెల్పూర్ జీపీ పరిధి వీరయ్యపల్లిలో ఉపాధి కూలీలకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ఆయన అవగాహన కల్పించారు. 18 ఏండ్లలోపు బాలికలకు వివాహాలు చేయొద్దని, చేస్తే అనారోగ్యాల పాలయ్యే ప్రమాదముందన్నారు. గ్రామాల్లో ఎవరైనా బాల్య వివాహాలు జరిపిస్తే సమాచారాన్ని చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి తెలుపాలన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన బాలలు విద్య, వైద్యం, పౌష్టికాహారం కోసం జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందించే స్పాన్సర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకుంటే అర్హులకు నెలకు రూ.4వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. అనంతరం చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ తిరుపతి బాలలకు అందించే సేవలను వివరించారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

గోవిందరావుపేట, మే 10: మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ములుగు డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య శుక్రవాం తనిఖీ చేశారు. ఇటీవల నిర్మించిన బర్త్ వెయిటింగ్ వార్డుతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించి చెత్తను తొలగించాలని ఆదేశించారు. గర్భిణులు, అసంక్రమిత వ్యాధుల రిజిస్టర్లను పరిశీలించారు.

ఐజీపీ చిత్తుగా ఓడించాలి : ఎమ్మెల్యే

గణపురం/టేకుమట్ల, మే 10: వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల కార్నర్ మీటింగ్‌కు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్ల మోదీ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఇచ్చింది ఏమీ లేదని, అయోధ్య రామ మందిరాన్ని నిర్మించి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవ చేశారు. మోదీ పాలనలో అదానీ, అంబానీ ఆస్తులు పెరిగాయని, పేదలను పట్టించుకోలేదన్నారు. బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కావటి రజితా రవీందర్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకుడు రామ్ నరసింహారెడ్డి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్,సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పోట్ల నగేశ్, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా టేకుమట్ల మండలంలోని రామకృష్ణపూర్(టీ) నుంచి మండల కేంద్రానికి ర్యాలీగా వచ్చి నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణతో కలిసి అభ్యర్థి కడియం కావ్య మాట్లాడారు. సంక్షేమాన్ని సంక్షోభంలో పడేసిన మోదీని, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీని తరిమికొట్టాలన్నారు.

కాంగ్రెస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి

పలిమెల, మే10: పలిమెల ప్రాంతం వెనుకబాటుకు కారణం 40 ఏండ్లుగా పాలించిన కాంగ్రెస్ పార్టీనే అని పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంతో పాటు లెంకలగడ్డ, పంకెన, సర్వాయిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, చల్లా నారాయణరెడ్డి, పలిమెల మండలాధ్యక్షుడు కోయల్‌కార్ నిరంజన్, యుత్ నాయకుడు లంగారి ఉపేందర్ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

మహదేవపూర్, మే 10: మండలంలో ఓ వివాహిత అదృశ్యమైంది. ఎస్సై పవన్‌కుమార్ కథనం ప్రకారం.. మండల కే